సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






మంగళవారం 7, జనవరి 2025 8 పేజీలు


# వాహనాలను జాగ్రత్తగా నడపండి

**సిఐ శివప్రసాద్**

**3 టౌన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- వాహనదారులు ఇంటి నుంచి బయటకు వెళ్ళింది మొదలు తిరిగి ఇంటికి వచ్చేంతవరకు కుటుంబ సభ్యులు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారని 3 టౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రైల్వే స్టేషన్, సూపర్ బజార్ సెంటర్లలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి చేపడుతుందన్నారు. 2వ పేజీలో...

- కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి దిశగా మారనున్ననియోజకవర్గం..
- కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం సన్నాహాలు ..
- కొత్తగూడెంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు గ్రీన్ సిగ్నల్
- ఇప్పటికే రైఫిలింగ్ సెంటరు మంజూరు..
- కొత్తగూడెం- పాల్వంచకు ఔటర్ రింగ్ రోడ్డు
- పట్టణాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి ప్రత్యేక నిధులు
- భూముల విలువలు పెరిగే అవకాశం... ఉద్యోగ, ఉపాధి మరింత అవకాశాలు




## ఎమ్మెల్యే కూనంనేని చొరవతో

# కార్పోరేషన్‌గా మారనున్న గూడెం



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్ర బిందువైన కొత్తగూడెం నియోజకవర్గం జిల్లా కేంద్రంగా ఉంది.. ఇప్పటికే నియోజకవర్గం పారిశ్రామికంగా దిన దినాభివృద్ధి చెందుతుందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలతోపాటు సుజాతనగర్ మండల కేం ద్రమైన సుజాతనగర్ తోపాటుగా 7 గ్రామపంచాయతీలను విలీనం చేస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీని కొత్తగూడెం అప్ గ్రేడ్ చేసి కార్పోరేషన్ గా ఏర్పాటు చేశారు. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇప్పటికే రాష్ట్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసి ముఖ్యమంత్రి కార్పోరేషన్ ఫైల్ పై సంతకం చేశారు. ఈ ఫైల్ ను రాష్ట్ర గవర్నర్ కు పంపించారు. గవర్నర్ ఆమోద ముద్రపడిన తర్వాత కొత్తగూడెం కార్పోరేషన్‌గా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో కార్పోరేష న్ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి రూపు రేఖలు కూడ మారిపోనున్నాయి. 2లో



# సుబాబుల లారీ కరెంట్ వైర్లకు తగిలి విరిగిన కరెంటు పోల్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి జనవరి6) మండల పరిధిలోని బొక్కలతండా సమీపంలో సుబాబు ల్లోడు చేసుకొని కారేపల్లి క్రాస్ రోడ్ మీదుగా వెలుతున్న సుబాబుల్ లారీ లోడు క్రాస్రోస్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న విద్యుత్ లైన్‌కు తగలడంతో విద్యుత్ వైర్లు తెగిపోయి స్తంభం విరిగిపోయింది. దీంతో ఆరు గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత లారీని ఆపి విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టారు.




# మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

**నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- దమ్మపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం శంకుస్థాపనలు చేసారు. దీనిలో భాగంగా మండలంలోని మారప్పగూడెం, ఆర్లపెంట గ్రామపంచాయతీలకు నూతనంగా ఎంఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ 20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే జారె చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. 4లో

## వామ్మో వైరాలో...

# నకిలీ విలేకరులు ?

- మూతబడ్డ మీడియా సంస్థల పేరుతో తిరుగుతున్న నకిలీలు
- అర్హత లేకపోయినా మీడియా అంటూ పర్యటనలు
- రాత్రి పగలు కార్లలో తిరుగుతూ ప్రజలకు అధికారులకు ఇబ్బందికరంగా మారిన నకిలీలు



వైరా టౌన్ (సూర్య న్యూస్) : వైరాలో మీడియా ముసుగులో కొందరు ఎలాంటి సంస్థలలో చానల్స్ లో పనిచేయకపోయినా మీడియా పేరు చెప్పుకొని ప్రజలను అదికారులను,హస్పటల్స్ నిర్వాకులను ఇబ్బంది పెడుతున్నారని పలువురు తెలుపుతున్నారు.మూతబడ్డ చానల్స్ సంస్థల పేరుతో మూతబడ్డ పత్రికల పేరుతో ఫలానా రిపోర్టర్లం మేము అంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్లలో తిరుగుతూ వ్యాపార సంస్థల నిర్వాహకులను అధికారులను సైతం కొందరు నకిలీ విలేకరులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు.నిజమైన జర్నలిస్టుల కంటే నకిలీ విలేకరుల హడవుడి ఎక్కువవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.సమస్యలను వార్తలు రుపంలో ప్రచురించి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్న పత్రికలు టీవీ ఛానల్ పై ప్రజలకు ఎంతో నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలను పోగొటే విధంగా కొందరు అర్హత లేకపోయినా రాత్రి పూట సైతం కార్లలో తిరుగుతూ ఇబ్బందులు గురి చేయడంతో పాటు మీడియా ప్రతినిధులు అందరూ మా చేతిలోనే ఉన్నారని మేమే చూసుకుంటామని చెప్పడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2లో

# వాహనాలను జాగ్రత్తగా నడపండి

మొదటి పేజీ తరువాయి




డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ నియమ, నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. ఎంత క్రమశిక్షణగా వాహనాలను నడుపుతామో... అంతే సురక్షితమైన గమ్య స్థానాలకు చేరుకుంటామని అన్నారు. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉంటూ వృత్తినే దైవంగా భావిస్తూ డ్రైవర్లు ముందుకు సాగాలన్నారు. ప్రయాణికులు ఎంతో నమ్మకంతో ఆటోలలో ప్రయాణం చేస్తుంటారని, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయకూడదని గుర్తు చేశారు. కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాలలో మన వాహనాలను మనం సక్రమంగా నడుపుకున్నప్పటికీ కొందరు వేగంగా వచ్చి ఢీకొంటుంటారని, అలాంటి వారి పట్ల కూడా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను నడపాలని సూచించారు. కొంతమంది ఎన్నో ఏళ్లుగా డ్రైవర్ వృత్తినే నమ్ముకుంటూ ఎలాంటి ప్రమాదాలు చేయకుండా జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు పురుషోత్తం, మస్తాన్, ఏఎస్సై రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# వామ్మో వైరాలో... నకిలీ విలేకరులు ?

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా రకరకాల వ్యక్తులు రకరకాల పేర్లతో సమావేశాలతో పేరుతో వసూళ్ల పర్వంనకు తెరలేపుతున్నారు.ఇలాంటి వారి పట్ల జాగ్రత్త ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది.ఇప్పటికే వైరాలో కొంతమంది వైద్యులు వ్యాపార నిర్వాహకుల అధికారులను పదేపదే ఇబ్బందులు గురి గురిచేయడం జరుగుతుంది. మీరు పని చేసే సంస్థ ఏమిటని అడిగితే రకరకాల ఐడి కార్డులను చూపించడం గట్టిగా ఎవరైన వివరాలు అడిగితే అక్కడ నుండి వెళ్లి పోవడం చేస్తున్నారు.మీడియా గురించి తెలియని వ్యక్తులు కూడా మీడియా పేరు చెప్పుకొని వాహనాలపై స్టిక్కర్లేసుకుని తిరగడం ఎవరైనా ఏదైనా అంటే మేము మీడియా అంటూ వారిపై ఎదురు తిరుగుతున్న సందర్భాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు వాస్తవంగా మండలంలో పనిచేసే విలేకరులు ఎవరో వారి గురించి ఇప్పటికే తెలుసుకొనడం వల్ల నకిలీలతో ఇబ్బంది పడుతున్న విషయాల్ని తెలుపుతున్నారు. నకిలీల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అనుమానం కలిగితే సమాజంలో ఉన్న అసలు మీడియా ప్రతినిధులకి లేదా పోలీస్ వారికి సమాచారం అందించి నకిలీలలకు అడ్డుకట్ట వేయాలని పలువురు అధికారులు ప్రజలు కోరుతున్నారు.

# పేదరిక నిర్మూలన-సామాజిక బాధ్యత

**కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**






**సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్)**- ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించగలుగుతారాని కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నాయంకులగూడెం గ్రామం, సుజాతనగర్ మండలంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం ను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, తిమ్మిరి నరేంద్రబాబు, మేకల దేవేంద్ర, ఎస్.కె.అంకుష్ పాషా, సుజాతనగర్ ఏఎస్ఐ, లెక్చరర్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేని చొరవతో కార్పోరేషన్‌గా మారనున్న గూడెం

మొదటి పేజీ తరువాయి



ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గానికి పాల్వంచ కొత్తగూడెం పట్టణాల్లోని ట్రాఫిక్ ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.450 కోట్ల నిధులు మంజూరుచేసి ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. దీంతో ఈ ప్రాంతాల్లోని ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బంది లేకుండ భారీ వాహనాలు... ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, రాజమండ్రి ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ ఔటర్ రింగ్ రోడ్ ఎంతో దోహదపడుతోంది. తెలంగాణలోని ఖమ్మం, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటుంది. దీంతోపాటుగా కొత్తగూడెం పట్టణంలో 40 ఎకరాల్లో నియోజకవర్గ కేంద్ర కింద మంజూరయ్యే ఇంటిగ్రేటెడ్ రిసిడెన్షియల్ స్కూల్ కూడ మంజూరైంది. దీని ద్వారా విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని చెప్పవచ్చు. రైపిలింగ్ సెంటరు సైతం మంజూరైంది. కొత్తగూడెం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకు కూడ మరింత సన్నాహాలు ప్రారంభమయ్యాయి. దీని కోసం కేంద్ర ప్రభుత్వం సర్వే చేసేందుకు కూడ సిద్ధమైంది. ఈ సర్వే చేపట్టేందుకు ఖర్చులకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రం ప్రభుత్వాన్ని అడగడంతో వెంటనే ఒప్పుకుని రూ.38లక్షల నిధులు మంజూరుచేసింది. ఇవే కాకుండ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటుగా సుజాతనగర్ మండలంలోని విలీన పంచాయతీలు కూడ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు కూడ అత్యధికంగా మంజూరయ్యే అవకాశాలు లేకపోలేదు. దీంతోపాటుగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతో పాటు మండల కేంద్రమైన సుజాతనగర్ లోని భూమల విలువలు కూడ పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికి భూముల ధరలు ఒక దశలో పెరిగి ఉన్నాయి. మరింతగా భూముల ధరలు పెరిగే అవకళాశాలు ఉన్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం మరింతగా పెరుగుతాయి. కార్పోరేషన్ ఏర్పాటైతే దీని పరిపాలన కోసం ఉద్యోగ సిబ్బందిని కూడ అదనంగా నియమించనున్నారు. ప్రత్యేక అధికారులు కూడ నియామకాలు జరపనున్నారు. ఇవేకాకుండ జిల్లా స్థాయిలో ఉన్న సూపరింటెండెంట్ పోలీసు జిల్లా కేంద్రంగ కొత్తగూడెం ఉండటంతో కమిషనర్ అఫ్ పోలీస్ (సీపీ) పిలవబడతారు. అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) గా పిలవబడనున్నారు. వార్డులు పోయి కార్పోరేషన్ పరిధిలో డివిజన్లు ఏర్పటు అయితాయి. పాల్వంచలో 24 వార్డులు ఉండగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు ఉన్నాయి. మొత్తం రెండు మున్సిపాలిటీ పరిధిలో 60 వార్డులు ఉన్నాయి. వీటితోపాటుగా సుజాతనగర్, కోమటపల్లి, లక్ష్మీదేవిపల్లి నర్సింగసాగర్, వేపలగడ్డ, నిమ్మలగూడెం, నాయకులగూడెం 7 గ్రామ పంచాయతీలు కూడ విలీనమయ్యాయి. దీంతో అవి డివిజన్లుగా మారనున్నాయి. ఒక్కొక్క డివిజన్ కు ఒక్కొక్క కార్పోరేటర్ ఎన్నిక కానున్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ను ఎన్ని డివిజన్లు చేస్తారో ఆయా ఓటర్లు సంఖ్యను బట్టి సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి ప్రకటించనున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు ఉండగా లక్షకు పైగా జనాభా ఉన్నారు. 65వేల ఓటింగ్ ఉంది. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 120లక్షల జనాభా ఉంది. 70వేల ఓటింగిపైగా ఉంది. సుజాతనగర్ మండల పరిదిలోని ఏడు గ్రామపంచాయతీలో 14 వరకు జనాభా ఉండగా 10 వేల పైగా ఓటింగ్ ఉంది. అయితే ఈ ఓటింగ్ ను బట్టి, జనాభాను బట్టి కొత్తగూడెం కార్పోరేషన్ ను బట్టి 35 నుంచి 40 వరకు డివిజన్లు ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కార్పోరేషన్ పరిధిలో భూములు, ఆస్తులు విలువలతోపాటు ఇళ్ల పంపులకు సంబందించిన పన్నులు కూడ అదే స్థాయిలో పెరగనున్నాయి. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో గత 20 ఏళ్లుగా మున్సిపాలిటీకి ఎన్నికలు జరగలేదు. దీనికి కారణం కోర్టులో కేసు ఉన్నందున ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పరిపాలనే కొనసాగుతోంది. కార్పోరేషన్ అయిన తర్వాత పాల్వంచ మున్సిపాలిటీ కూడ కార్పోరేషన్ పరిధిలోకి రావడంతో దానికి కూడా ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రెండు దపాబ్దాల కాలంగా ఎన్నికలు జరగని దానికి కార్పోరేషన్ ఏర్పాటుతో ఎన్నికలు జరిగితే అక్కడ పలు పార్టీల నుంచి ప్రజా ఆమోదం పొందే అవకాశాలు ఉన్నట్లు సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తమ అవుతున్నాయి.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**బిఆర్ఎస్ కేడర్ ను అక్రమ కేసులతో వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**హామీలను అమరపరచాలంటూ తాసిల్దార్ కు టీఆర్ఎస్ నేతల వినతి పత్రం**





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** - అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తున్నదని, ప్రశ్నించిన టీఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధాలకు గురి చేస్తున్నారని పార్టీ వ్యవస్థాపకులు దిండిగల రాజేందర్ అన్నారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన దీక్ష అనంతరం అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.అబద్ధపు హామీలతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15 వేలు అందిస్తామని చెప్పి రూ.12 వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని దిండిగాల రాజేందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయాల ఎదుట రైతు నాయకులు, పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగ రైతు నాయకులు దేవిలాల్,లస్కర్, భూకే సురేష్ , అజ్మీర కవిత మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇవ్వాలని, రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కొండంత రాగం తీసి కూని పాట పాడిన చందంగా ఉన్నది కాంగ్రెస్ సర్కారు తీరు అని రైతు భరోసా పై ఏదో చేస్తున్నట్టు హంగామా చేసిన ప్రభుత్వం తీరా కోతలకు పెద్దపీట వేసిందని దుయ్యబట్టారు.ఎన్నికల సమయంలో అధికారాన్ని దక్కించుకునే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇబ్బడి ముబ్బడిగా అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రియాంక గాంధీ ,రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే హామీల వర్షం కురిపించారని ఇచ్చిన హామీ ప్రకారం, రైతు భరోసా రూ 15వేలు కచ్చితంగా చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,ఎస్ రంగనాథ్, మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావు సింగ్ నాయక్,ఉద్యమ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఎండి జబ్బర్, గిన్నారపు రాజేష్,సాతల హరికృష్ణ, రాచపల్లి శీను, తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఆ దూరి రవి,ఎలమందల వాసు, ఎస్.కె సర్దార్, ఎస్.కె చాంద్ పాషా ,సన రాజేష్, ఈదుల ముత్తయ్య, పరికపెల్లి రవి,వర రమేష్, మునిగంటి శివ,వంగా సునీల్, శ్రీకాంత్, కిషన్ పాసి, కొండు రవికాంత్, ఎస్కే ఇమ్రాన్, తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే ఘాజి,మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి కోక్కు సరిత,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనీస వేతనాల సలహా మండలి సభ్యునిగా ప్రమాణం స్వీకారం చేసిన యారం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యుడి గా సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలోని ఐఎన్టీ యూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం హైదరాబాదులో చైర్మన్ జనక ప్రసాద్ సమక్షంలో బోర్డ్ సభ్యునిగా యారం పిచ్చిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘాల ప్రతినిధిగా తన పై నమ్మకంతో ఈ పదవి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ జనగ ప్రసాద్ ,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఐఎన్టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.పారిశ్రామిక ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో ఈ పదవి దక్కటం తనకెంతో గర్వకార ణంగా ఉందన్నారు.వచ్చిన అవకాశాన్నికార్మికుల పక్షాన నిలబడి హక్కులు సాధించే విధంగా పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు.త్వర లో జరగబోతున్న ఐ టి సి ఎన్నికలలో ఐఎన్టీ యూసీని విజయఢంకా మోగించడం తన ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు.అనంతరం చైర్మన్ జనక ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో అభినందిం చారు. ఈ సందర్భంగా యారం పిచ్చి రెడ్డిని పలువురు అభినందించారు.

# కొత్తగూడెం బాలోత్సవ్ త్రివేణి విద్యార్థి ప్రతిభకు పట్టం





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల విద్యార్థి బి. విరాట్ తేజ్ కథారచనలో తన ప్రతిభను చాటి బహుమతిని కైవసం చేసుకున్నారు. కొత్తగూడెం బాలోత్సవ్ కల్చరల్ సొసైటీ వారు నిర్వహించిన కవితా, కథ కార్యశాల శిక్షణ శిభిరంలో ప్రముఖ రచయితలు మెలకువలు నేర్పించారు. త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డా? గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందిస్తూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు కవితా కథ సంస్కృతిక రంగాలలో నిష్ణాతులుగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఫాతిమా మరియు కృష్ణ పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరికి అరుదైన గౌరవం







### జ్యోతిరావు పూలే ఎక్సలెంట్ అవార్డు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరికి అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదులో సోమవారం గాడ్సల్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను ముందుండి నిరుపేద విద్యార్థులకు విద్యా ఉపాధి వైద్యం తదితరవి అందించాలని ధ్యేయంగా తన కొల్లి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సహకారాలు అందించిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరికి గుర్తింపు పొందిన సంస్త గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూ యార్క్, యు ఎస్ ఏ,ఇండియా సినీ నటుడు బలిరెడ్డి పృథ్వీరాజ్ చేతులమీదుగా జ్యోతిరావు పూలే ఎక్సెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పన చౌదరి చేసిన సమాజంలో విశిష్ట సేవలను గుర్తించి ఇలాంటి అరుదైన గౌరవం రావడం చాలా శుభ పరిణామని అభినందనలు తెలియజేసారు. ఆమె చేస్తున్నటువంటి సేవలను గుర్తించి అవార్డుతో ఆమెను సత్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ ఆర్ దొరస్వామి, మణి మహేష్, మహిళా ఆర్టిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ నీళ్లను అందించాలని ప్రజాక్షు అందించండి

### ఎమ్మెల్యే కోరంకు కౌన్సిలర్ రవి విజ్ఞప్తి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన సత్యనారాయణపురం గ్రామంలో భగీరథ నీళ్లు గత పది సంవత్సరాల నుండి పుష్కలంగా నీళ్లు వచ్చేవని, గత ఆరు నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు వాటర్ తగ్గించడంతో ఇక్కడ ప్రజలు వాటర్ సమస్య ఎదుర్కొంటున్నారని వారికి గతంలో మాదిరిగా నీళ్లు పుష్కలంగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఒకటో వార్డు కౌన్సిలర్ వారా రవి కోరం కనకయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై లోగడ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు గత పది సంవత్సరాల నుండి నీళ్ళు పుష్కలంగా వచ్చి ఇప్పుడు ఎందుకు భగీరథ నీళ్లు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమస్యను గుర్తించి సత్యనారాయణపురం గ్రామస్తుల దాహార్తిని తీర్చాలని ఇటు ఎమ్మెల్యేను, కౌన్సిలర్ ను ప్రజలు ప్రాధేయ పడుతున్నారు.

# హమాలీ కార్మికుల సమ్మెకు ఐఎఫ్ టియు మద్దతు



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) –** వేతనాల పెరుగుదలపై జిసిసి హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దిన్,జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సోమవారం ఇల్లెందు జిసిసిలో సమ్మెలో పాల్గొన్న హమాలీ కార్మికులతో కలిసి వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం బరువులు మోసే హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. సివిల్ సప్లై,జిసిసి లో పని చేసే హమాలీ కార్మికులకు పెరిగిన వేతనాలను ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. చాలిచాలని వేతనాలతో హమాలీ కుటుంబాలు దుర్భరమైన జీవనం గపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పెరిగిన వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పెంచిన వేతనాలను చెల్లించే వరకు కార్మికులు ఐక్యంగా సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు నాయకులు సింగారపు శ్రీనివాస్ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# నర్సింగ్ సిబ్బంది సేవలు మరువ లేనివి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జతేష్ పాటిల్ అన్నారు. ఐ.ఎం.ఎ హాల్ నందు ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ –1, గ్రేడ్–2 మరియు హెడ్ నర్సుల అభినందన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఎంతో ఒత్తిడితో రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు సేవ చేస్తూ, రోగికి వైద్యునికి మధ్య అనుసంధానంగా వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఎన్ని వత్తిళ్లు ఉన్నా కూడా రోగికి వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నర్సులను ఆయన ప్రశంసించారు. వృత్తిలో భాగంగా ఎటువంటి సమస్యలు ఉన్న తానున్నానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని టివివిపి ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ సునీల్ మజ్నేకర్, డాక్టర్ హర్షవర్ధన్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధి కొరకు తాసిల్దారును కలిసిన రోటరీ బృందం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం లో ఉన్నటువంటి ఊర చెరువును 30 లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయాలని, మినీ ట్యాంక్ బండ్ గా రూపొందించాలని సంకల్పించిన తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ఈ చెరువును అభివృద్ధి పరచడానికి రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ హైదరాబాద్, ఐటిసి ఇన్ భద్ర సారపాక రోటరీ క్లబ్ లకు గవర్నర్ గా అనుమతులు మంజూరు చేశారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జిల్లా కలెక్టర్ రోటరీ క్లబ్ వారికి కావలసిన అనుమతులు గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరి తదితర ప్రభుత్వ అనుమతులను ప్రతిఘటన పూర్తి చేసి ఇవ్వాల్సిందిగా స్థానిక తహసిల్దార్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే రోటరీ ఇంటర్నేషనల్ 3150 జిల్లా తాజా మాజీ గవర్నర్ రో.డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విసార్డ్స్ అధ్యక్షులు రొటేరియన్ నంబూరి వెంకటరాజు మరియూ ప్రాజెక్ట్ కాంటాక్ట్ రోటేరియన్ సురేన్ పోరూరి లు బూర్గంపాడు తహసిల్దారు ముజాహిద్ ను కలిసి అనుమతులు తరితగతిన మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతులు రాగానే చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని మార్చి లోపల పనులు పూర్తి చేయ సంకల్పించామని రోటరీ బృందం తాసిల్దార్ ముజాహిద్ కి తెలియజేశారు.

# అన్నప్రాసన వేడుకలా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామంలో పోతురాజు కృష్ణ బాబు అఖిల దంపతుల కుమారుడు దీక్షిత్ అన్నప్రాసన వేడుకను నిర్వహించారు.ఈ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్‌కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ, పాతర్లపాటి వెంకటేశ్వర్లు, చేరుకుమల్లి నవీన్ కుమార్, కొక్కుల సూరయ్య,సోబ్బని లాలయ్య, కంచెపొగు రాజేశేఖర్, పోతురాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ –జి.యం కృష్ణయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతల యువకులకు, భూనిర్వసితులకు, వారి పిల్లలకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్గా శిక్షణ ఇవ్వనున్నట్లు జి.యం కృష్ణయ్య తెలిపారు.స్థానిక సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జి.యం మాట్లాడుతూఈ దరఖాస్తుకై కనీస అర్హతలు: 10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి.హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3 సం.రాల అనుభవం కలిగి ఉండాలి.ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియాలోని యం.వి.టి. కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు (విద్యఅర్హత, కుల ధృవీకరణ పత్రం, వయసు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్సు) జోడించి ఈ నెల 15వ తేదీ లోపు ధరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

# గౌడ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదాం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఏజెన్సీలో గౌడ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదాం అని ఏజెన్సీ గౌడ కులస్తుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నారాటి వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం బత్తిని సాయన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారుతున్న ఏజెన్సీలోని గౌడ కులస్తుల తలరాతలు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం గౌడ కులస్తులకు కల్పించిన ఆర్టికల్ 342, 5 షెడ్యూల్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ పథకాలతో పాటు రుణాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆ సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాసారపు సురేష్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల రంజిత్ తో పాటు 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, మంద రాజన్న, ఉమ్మగాని సత్యం, బత్తిని రామ్మూర్తి, మాచర్ల సత్యం, శ్రీరామ్ కోటయ్య, బసవ వెంకన్న, యాసారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలపై దృష్టి పెట్టండి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలం బద్రు తండా గ్రామపంచాయతీలో నివాసముంటున్న చింతా లక్ష్మీకాంత సర్వే నెంబర్ 941/1అ, ఖాతా నెంబర్ 5113 విస్తీర్ణం 8 గుంటలు, తమ తల్లి మూతి చుక్కమ్మ పేరున ఉన్న భూమి విస్తీర్ణం 8 గుంటలు భూమి మొత్తంగా 16 గుంటలు ఉండగా, పట్టాదారు పాస్ పుస్తకం కోసం పలుమార్లు తాసిల్దార్ కార్యాలయం కి తిరిగినప్పటికీ న్యాయం జరగలేదని, తగిన న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు నిమిత్తం సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్ కు సిఫార్సు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మధురబస్తి లో నివాసం ఉంటున్న ఎంఏ రియాజ్ తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయం నుంచి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి ఉన్నానని, దరఖాస్తు చేసి నెల రోజులు దాటినా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, సమాచార దరఖాస్తును పూర్తి పారదర్శకంతో సమాచారం ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్ కు సిఫార్సు చేశారు. సుజాతనగర్ మండలం లక్ష్మీపురం తండాలో నివాసం ఉంటున్న బోడ రామ అనే రైతు ఆర్ఓఎఫ్ఆర్ అటవీహక్కుల పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్నానని, తనకి ఉన్న ఎకరం 30 గుంటల వ్యవసాయ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా 20 సంవత్సరాల క్రితం టేకు చెట్లను వేయడం జరిగిందని, టేకు చెట్లు పెద్దగా పెరగడం వల్ల పంటలు దిగుబడి రావటం లేదని, తనకు ఉన్న 30 టేకు చెట్లను నరికి అమ్ముకొనేందుకు అనుమతి ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు నిమిత్తం సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్ కు సిఫార్సు చేశారు. ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామం లో నివాసం ఉంటున్న రామ్మోహనరావు మామిడి గుండాల గ్రామంలో సర్వే నంబర్లు 130/2డి /5/1,105/3,80,81,130/2డి /5/3 లోని తమ వారసత్వ భూమిలో కొంతమంది అక్రమంగా బోర్లు వేస్తున్నారని, తమ భూభాగంలో బోర్లు వేయకుండా నిలుపుదల చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు నిమిత్తం తహసిల్దార్ కు సిఫార్సు చేశారు. సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి వెనుక వీధిలో గత ఎనిమిది నెలల నుండి తాగునీరు రావడం లేదని, తమ బోర్లల నుంచి మురికి నీరు వస్తుందని, దరఖాస్తును పరిశీలించి తగిన చర్యల కోసం బూర్గంపాడు ఎంపీడీవో కు సిఫార్సు చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో పరిపాలన అధికారి రమాదేవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## సీఐ ఇంద్రసేనారెడ్డి

### జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమం





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ ఆటో అడ్డ వద్ద చేపట్టిన అవగాహన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆదేశాలతో ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, భద్రతపై అవగాహన కల్పింస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల పై డ్రైవర్లకు,ప్రజలకు పలు సూచనలు చేశారు.మితిమీరిన వేగంతో వాహనాలను నడపవద్దని, అతివేగంతో నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు వెళ్లాలని సూచించారు.పద్దెనిమిది ఏళ్ల లోపు మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఆటో డ్రైవర్ లు, ట్రాక్టర్ డ్రైవర్లు తమవెంట వాహనాలకు సంబంధించిన పత్రాలను ఉండేలా చూడాలన్నారు.ప్రతి వాహన వెనక భాగంలో రేడియం స్టిక్కర్లు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సీఐ పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు,హెల్మెట్ ను ధరించాలన్నారు. సీఐ ఇంద్రసేనారెడ్డి పలు వాహనాలకు రేడియం స్టిక్కర్లను స్వయంగా అంటించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చావాల చంద్రశేఖర్, ఏఎస్సై తోట కోటేశ్వరరావు, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె





## నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం శంకుస్థాపనలు చేసారు. దీనిలో భాగంగా మండలంలోని మారప్పగూడెం, ఆర్లపెంట గ్రామపంచాయతీలకు నూతనంగా ఎంఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ 20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే జారె చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. దమ్మపేట అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణం, నాగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా లింగాలపల్లి తొట్టిపంపు గ్రామాలలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లు కల్వర్టుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. లింగాలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆర్లపెంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరగాలని, గ్రామస్తుల ఇష్టపూర్వకంగ వారి సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో రానివారు అసంతృప్తి చెందవద్దని, రాబోయే నాలుగు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించటమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమైన లక్ష్యమన్నారు. రైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి రూ 12 వేలు ఇవ్వాలని ఇటీవల క్యాబినెట్ నిర్ణయించిందని దీని ప్రకారంగా ఈనెల చివరి నుంచి ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. భూమిలేని వారికి కూడా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఒక్కొక్క కుటుంబానికి రూ 12 వేలు త్వరలో ఇవ్వబోతున్నామని తెలిపారు. ధరణిలో జరిగిన తప్పులు సరి చేసేందుకు భూభారతి రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చామని, ఇకమీదట భూముల విషయంలో అవకతవకలు జరిగే అవకాశం లేదని పట్టాలు ఉండి భూమిలేని వారికి భూభారతి ఓ వరం ఈ చట్టం ద్వారా వారికి న్యాయం జరుగుతుందన్నారు. అధునాతన టెక్నాలజీతో సర్వే చేసి పంట పండే భూములకు రైతు భరోసా ఇస్తామని, దొడ్డి దారిన రైతు భరోసా పొందటానికి అవకాశం ఉండదని, నిజమైన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడే పేదలకు ఉచితంగా ట్రీట్మెంట్ చేపించడానికి రూ 30 లక్షల వరకు ఎల్ఓసి రూపంలో ఇచ్చే అధికారం తనకు ఉందన్నారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే సహాయం చేస్తానన్నారు. అలాగే ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందినవారు ఆయా బిల్లులను అందిస్తే ప్రభుత్వం నుంచి సిఎంఆర్ఎఫ్ ద్వారా డబ్బులు ఇప్పిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కోపరేట్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, శ్రీరాముల ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, రావు పండు బాబు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రామారావు, యువజన నాయకుడు కాక రమేష్, వంకా బాబురావు, ఎర్రా వసంతరావు, మాజీ ఎంపిటిసి గూడపాటి వెంకటరావు, దొడ్డా భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

## -కదం తొక్కిన గులాబీ దళం

## - గులాబీ జెండాలతో నిరసన ర్యాలీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రైతుబంధు అమలుపై తెలంగాణ ప్రభుత్వం రోజుకో మాట చెబుతూ మోసం చేస్తుందని పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు అమలుపై రోజుకో మాట చెబుతున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ. 15 వేలు ఇస్తానని చెప్పి మాట మార్చి రూ.12 వేలు ఇస్తామనడం సమంజసం కాదని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని వారు అన్నారు. అనేక రకాల హామీలు ఎన్నికల ముందు ప్రకటించి ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం కాలం గడుస్తున్న పూర్తిస్థాయిలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. సాధ్యం కానీ హామీలతో తెలంగాణ



ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వియ్యం బంజర్ రింగ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు గులాబీ దళం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలని తాసిల్దార్ గంట ప్రతాప్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్ బాబు, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్ బాబు, లక్కినేని వినీల్, మందడపు అశోక్ కుమార్, చెక్కిలాల లక్ష్మణరావు, తేజవత్ తావు నాయక్, కొప్పుల గోవిందరావు, వంగా గిరిజాపతి, షేక్ గౌస్, వంగ సురేష్, మల్లెల శ్రీనివాసరావు, చీపి వెంకటేశ్వర్లు, ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలానికి పాదయాత్రతో రామభక్తులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఆంధ్ర ప్రాంతానికి చెందిన శ్రీరామ భక్తులు భద్రాచలం శ్రీ రామచంద్ర మూర్తిని దర్శనార్థం పాదయాత్రతో బయలుదేరారు. ఆంధ్ర రాష్ట్రం గంపల గూడెం మండలం సత్యాల పాడు గ్రామానికి చెందిన సత్యంబకేశ్వర గురుస్తానం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పాద యాత్రలో భాగంగా సుమారు 400 మంది పైగా శ్రీరామ భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భద్రాచలానికి పాదయాత్ర చేస్తూ సోమవారం వియ్యం బంజర గ్రామానికి చేరుకున్నారు. వియ్యం బంజర్ అభయాంజనేయ స్వామి శ్రీరామ సేవా సమితి సభ్యులు మిట్టపల్లి నరేంద్ర కుమార్, అనుమోలు సాంబశివరావు శ్రీరామ భక్త బృందానికి స్వాగతం పలికి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీరామ సేవకులు పళ్ళు, పరాహారాలను వారికి అందజేసారు. శ్రీ సీతారాముని పల్లకిని మోస్తూ పెనుబల్లి శివారుల వరకు పాదయాత్ర చేస్తూ వీడ్కోలు పలికారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## -రైతులకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

## -2 లక్షల రుణ మాఫీ, బరోసా రూ,, 15 వేలు తక్షణం అమలు చేయాలి

## -ప్లే కార్డులు, నల్ల రిబ్బెన్ లతో, రైతు నినాదాలతో నిరసన

**కల్లూరు జనవరి06(సూర్య న్యూస్) :**

కల్లూరు పట్టణం మెయిన్ సెంటర్ లో డా,, బి. అర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట... బి అర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో... రైతు భరోసా 15 వేలు, రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూ రైతులు, బి అర్ ఎస్ నాయకులు ప్లే కార్డు లు చేత భూని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాబి అర్ ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిందో ఆయా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వారు చేసే పథకాలు అమలు కంటి తుడుపు చర్యలే తప్ప, రైతులకు కానీ, సామాన్య ప్రజలకు గానీ పూర్తి స్థాయిలో అందటం లేదని అందుకు ఉదాహరణలే రైతు ఋణమాఫీ 2 లక్షలు, రైతు భరోసా 15వేలు , రైతు కూలీలకు 12 వేలు, ప్రతి మహిళలకు 2500 వంటి పథకాలు నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడమేననీ అన్నారు. మాటలగారడీలతో... అరచేతిలో వైకుంఠం చూపించిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందనీ విమర్శించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా ఇచ్చిన హామీలన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ ,మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, రై.స.స. మండల మాజీ కన్వీనర్ , సీనియర్ నాయకులు డా,, లక్కినేని రఘు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వర



రావు,ఏ ఎం సి మాజి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అద్యక్షులు పెదకంటి రామకృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మచ్చా హనుమంతరావు, కొరకొప్పు ప్రసాద్, సరాబు వేంకటేశ్వర రావు, ఉబ్బన వెంకటరత్నం, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు సయ్యద్ రావూఫ్, వల్లభనేని రవి, అజ్మీరా జమలయ్య, మాజీ సర్పంచ్ లు రావి సూర్య నారాయణ, భానోత్ కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి అనూష వెంకట రెడ్డి, బుర్రి నరసింహారావు, శీలం పుల్లారెడ్డి , నందిగాం ప్రసాద్, కుక్కా ఆంజారావు, కువ్వారపు విజయారావు, మోదుగు వీరయ్య , ఏ ఎం సి మాజీ డైరెక్టర్ లు కట్టా అర్లప్ప, కొంగల లెహం , మోర్తాల పిచ్చిరెడ్డి, వార్డు సభ్యులు కొత్తపల్లి వేంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, పాలడుగు శంకర్ రావు, ఎస్టీ సెల్ నాయకులు భానోత్ లక్ష్మణ్ నాయక్, వాసిని నారాయణ రావు, భాణోత్ కృష్ణ (నేపాల్), ఎనుమల రాంబాబు, బోల్లం వెంకటేశ్వర్లు, బి. బంతిరామ్, సిరసాని రాజు, ఖమ్మంపాటి నాగేశ్వర రావు, బాలస్వామి, యాకోబు మరియు పట్టణ,గ్రామ శాఖల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లికార్జున ఆలయంలో అయ్యప్ప స్వాములకు భిక్షను సుంకర రాంబాబు, నిర్మల దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు రాంబాబు, నిర్మల దంపతులను ఆశీర్వదించారు. ఆలయ నిర్వాహకులు చైర్మన్ యారం వెంకటేశ్వరరావు జయశ్రీ లకు, సుంకర రాంబాబు రూ.5 వేలు, అన్నదానానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నరేందర్ కుమార్, కోయ సత్యమోహన్, పరుచూరి వెంకటేశ్వరరావు, ఉయ్యూరి ప్రసాద్, పామర్తి శ్రీను గురు స్వామి, కూరపాటి శ్రీను, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం సభ్యత్వ నమోదు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



మహిళా హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర సమైక్యలో సభ్యులుగా చేరాలని ఐద్వా మండల కార్యదర్శి మెట్టపల్లి నాగమణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఒకరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం పెనుబల్లి మండలంలో ప్రారంభించారు. లంకపల్లి కొత్తలంకపల్లి మండాల పాడు గ్రామంలో సుమారు 400 మంది సభ్యత్వాన్ని స్వీకరించినట్లు నాగమణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొన్న సమస్యలపై ఆందోళన నిర్వహించుటకు ప్రజావేదికను ఏర్పాటు చేసే దిశగా సభ్యత నమోదు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మాదాసు నాగేశ్వరి, పద్మప్రియ, రజని, రమణమ్మ, సరస్వతి, కృష్ణవేణి, చింతల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 6 ఖమ్మం నగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్, మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ, కొరివి దయానంద్, కొట్టే సుధాకర్, దాసరి శ్రీనివాస్, గాదరి బాబు, కరాటే వేణు, జమ్మి వీరబాబు, పేరం మల్లయ్య, కుమ్మరి వీరబాబు,దారా సంజీవరావు నల్లపు రమేష్, బింద రమేష్, చింతపల్లి వెంకన్న నారమల్ల వెంకన్న, మీనయ్య, తోగరు భాస్కర్, ఫిరంగి నరసింహారావు, మున్నా అంతోటి నవీన్, సైదా, చప్పిడి ప్రభాకర్, జి.శ్రీనివాస్, పి.ఉపేందర్, జంగం రమేష్, తొగరు రమేష్, చింతల రవి, ఎజ్జు ఏలియా, కొర్లపాటి చిరంజీవి, కొట్టే నాగేందర్, నామ ఏసురత్నం, కొప్పుల రామారావు, జి.అంజి, చింతమల్ల బాబు, అంబడపూడి పేతురు తదితర నాయకులు పాల్గొన్నారు

# సింగరేణిలో పెట్రేగిపోతున్న సిండికేట్ ఆగడాలు..

### -పల్లె గ్రామంలో తనిఖీల పేరుతో దాడులు

### -చీమలపాడు గ్రామంలో నిలదీసిన గ్రామస్తులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జనవరి6)మండలంలో సిండికేట్ ఆగడాలు పెట్రేగిపోతున్నాయి. ఎక్సైజ్, పోలీసు శాఖ చేయాల్సిన పనులను సైతం సిండికేట్ తన ప్రయివేట్ సైన్యం చేయిస్తూ గ్రామాల్లో భయాందోళలను సృష్టిస్తుంది. కారేపల్లి మండలంలోని మద్యం దుకాణాలు నుండి కాకుండా వేరే ప్రాంతాలనుంచి మద్యం తీసుకవస్తున్నారంటూ మద్యం దుకాణాల ప్రయివేటు సైన్యం కిరాణా షాపులలో తనిఖీలు, దాడులకు పాల్పడుతుంది. సోమవారం చీమలపాడు ప్రాంతచంలో మద్యం సిండికేట్ మనుషులు కిరాణ షాపులలో తనిఖీలు చేస్తున్నారు. మీరు ఎవరు అని ప్రశ్నించినా పట్టించుకోకుండా తనిఖీలు చేస్తుండటంతో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ వారిని నిలదీశారు. సిండికేట్ అయి ధరలు పెంచినా తమ వద్దనే బెల్టు షాపులకు మద్యం తీసుకవెళ్ళాలని డిమాండ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. మద్యం నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీసు పనులను మీరే చేస్తానని నిలదీశారు. మీపై పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మద్యం యాజమానులు బుజ్జగింపు చర్యలు చేపట్టారు. మరో సారి ఇలాంటి చర్యలు చేయమంటూ సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా గ్రామస్తులు ససేమిరా అంటూ వారిని నిలదీశారు. గ్రామస్తులను మాటలలో పెట్టి మద్యం వ్యాపారులు అక్కడి నుండి జారుకున్నారు.

**మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి**

సిండికేట్‌గా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయించటంతో పాటు గ్రామాలలో కిరాణా షాపులపై దాడులకు తెగబడుతున్న మద్యం షాపు యాజమానులపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ డిమాండ్ చేశారు. కిరాణాషాపులపై మద్యం వ్యాపారులు దాడు చేయటంపై గిరిజన ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# వైరా ప్రజానీకంతో... నాకున్న అనుబంధం మరువలేనిది..!

### -నా వెంటే ఉంటూ .. నా అభివృద్ధికి దోహదపడిన వైరాకు కృతజ్ఞతలు..

### -వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో.. “నాయుడు'కి అభినందనలు. వెల్లువ..!.

**వైరాసూర్యమేజర్ న్యూస్:౹-**





వైరా ప్రజానీకంతో.. నాకున్న స్నేహ సంబంధం..వెలకట్టలేనిదని.... నా వెంటే ఉంటూ.. ఇంత ఉన్నతికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్ర మండలి అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన నాయుడు సత్యనారా యణకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. నాయుడు సత్యనారాయణకు వైరాలో అభినందన సభ కార్యక్రమం సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి డప్పు వాయిద్యాలతో కోలాటాల నడుమ పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు.. అంతే కాకుండా నాయుడు సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు పెద్ద ఎత్తునస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయుడు,సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి . మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.. వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద నుండి వైరా రింగ్ రోడ్ సెంటర్ వద్దకు వరకు అక్కడినుండి వైరా వాసవి కళ్యాణ మండపం వరకు డప్పు వాయిద్యాలు నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయుడు సత్యనారాయణ, రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర మార్క్ పెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లు వైరా ప్రజానీకానికి అభివాదం చేశారు.. పార్టీలకతీతంగా వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో వనమా విశ్వేశ్వరరావు నిర్వహించిన ఈ ఆత్మీయ సభకు పలు పార్టీల నుండి ప్రముఖులు హాజరయ్యారు . ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసిన వనమా విశ్వేశ్వరరావును పలువురు అభినందించారు. అనంతరం నాయుడు వరుణ్ కు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సత్కరించారు .ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి, వైరా ముని స్పల్ చైర్మన్ సూతకాని జైపాల్, నూకల శ్రీనివాసరావు,నూకల ప్రసాద్ రావు ,వదినేపల్లి చక్రవర్తి కొంటాలపల్లి వెంకట సుబ్బారావు నాయుడు సత్యనారాయణ కుమారుడు నాయుడు వరుణ్, పబ్బతి ప్రవీణ్,వనమా కళ్యాణ్ కృష్ణ, ఎంద్రపూడి శివశంకర్, వైరా మిట్టపల్లి కిరణ్ కుమార్, కొప్పురావూరి శబరినాథ్,, విజయ్ కుమార్, ధారా వెంకటకృష్ణ, బోనాల సాయి నిఖిల్, కటకం శివకృష్ణ, సముద్రాల మురళీకృష్ణ, కొణతాలపల్లివెంకట సుజిత్, మాలే ఉదయ్ తేజ, వనమా కార్తీక్, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, అనుమోలు నాగేశ్వరరావు, రాకేష్, కొల్లా రాంబాబు, బోళ్ల గంగారం, చల్లా వెంకటరమణ, జల్లా అవినాష్, రంగా రమేష్ పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా - స్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలలో క్రాంతి విద్యార్థుల ప్రతిభ

**వైరాసూర్యమేజర్ న్యూస్:౹౹**



ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యువజన ఉత్సవాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ పోటీలలో బహుమతులు సాధించడం జరిగినది. ఈ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ విభాగంలో వ్యాసరచన పోటీల్లో జాలాది అనూష ప్రథమ , పెట్రాట్రిక్ పోయెమ్ విభాగంలో ఎస్కే నగీన ప్రథమ , రంగోలి పోటీల్లో కే తిరుపతమ్మ ద్వితీయ , పోస్టర్ పెయింటింగ్ విభాగంలో నిఖిలేంద్ర ద్వితీయ మరియు క్విజ్ పోటీల్లో ఎస్ కే రియాజ్, భాగ్యలక్ష్మి, విష్ణు తృతీయ మరియు ఎలక్యూషన్ పోటీల్లో ఈ ప్రవీణ్ తృతీయ బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు , ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ పునః ప్రారంభం

**వైరాసూర్యమేజర్ న్యూస్:౹౹**






వైరాలో తల్లాడ రోడ్డు లోని శ్రీ సాయి లక్ష్మీ వే బ్రిడ్జి పక్కన ఎస్ ఎస్ ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సోమవారం ఉదయం పునః ప్రారంభించారు ప్రారంభోత్సవ ఆఫర్గా ప్రతి ఫ్యామిలీ ప్యాక్ 650 రూపాయల కొనుగోలుపై మినీ బిరియాని ఉచితంగా ఇస్తున్నామని ఎస్ఎస్ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రోప్రైటర్ పెద్దిరెడ్డి హరిబాబు తెలిపారు అదేవిధంగా క్యాటరింగ్ సదుపాయం డోర్ డెలివరీ సౌకర్యం ఆర్డర్ ఇచ్చిన వారికి పంపుతామని నిర్వాహకులు తెలిపారు కావున మా వ్యాపార అభివృద్ధికి సహకరించవలసిందిగా వారు తెలిపారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాజీ శాసనసభ్యులు రాములు నాయక్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు చింత నిప్పు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు మిట్టపల్లి నాగి వార్త రిపోర్టర్ కొత్త వెంకటేశ్వరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు చెరుకూరు శ్రీనివాసరావు అబ్బూరి రమేష్ మరికంటి రాంగోపాల్ పిల్లలమర్రి శ్రీకాంత్ పోలా శ్రీనివాసరావు కట్ల రంగారావు కట్ల సంతోష్ దొడ్డ పుల్లయ్య పొదిలి హరినాథ్ నూతి సత్యనారాయణ పులి కృష్ణార్జునరావ్ డాక్టర్ దారెల్లి కోటయ్య చింత నిప్పు మురళీధర్ రావు పోసూరి శ్యామ్ దాసరాజు కుటుంబరావు పెనుగొండ ఉపేందర్ రావు కొల్లా రాంబాబు పెద్దిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిద్దాం... ప్రమాదాలు నివారిద్దాం...

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రోడ్డు నియమాలను, భద్రతను పాటిస్తూ వాహనాలను నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించి తమ ప్రాణాలు, ఎదుటివారి ప్రాణాలు కాపాడుకోవాలని ఏ ఎం వి ఐ విజయశాంతి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాస్ ఉత్సవాల్లో భాగంగా ముత్తగూడెం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారికి వాటి ఆవశ్యకతను వివరించారు. సీట్ బెల్ట్, హెల్మెట్లు ధరించి రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని గులాబీ పువ్వులను అందించి రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతో అధిక శాతం మరణాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలు నివారించే బాధ్యత మనందరిపై ఉందని ముఖ్యంగా యువత రోడ్డు నియమాలను అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా తమ ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడిన వారమవుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సిహెచ్. వెంకటేశ్వరావు, వి నిచ్చల, టీబీఏ సాహెల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ. 2 కోట్ల గంజాయి, డ్రగ్స్ కాల్చివేత..

-831 కేజీల గంజాయి,11 గ్రాముల ఎండిఎంఎ దాహనం



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబడిన 831 కేజీల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను గోపాల్ పేట్ గ్రామం, తల్లేడ మండలంలో ప్రభుత్వ అమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సల్టింగ్ లిమిటేడ్‌లో సోమవారం కాల్చివేశారు. డిస్పోజల్ అధికారి ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు రూ. 2 కోట్ల విలువ చేసే గంజాయి, డ్రగ్స్‌ను దాహనం చేశారు.డ్రగ్స్‌ను కాల్చివేసిన అధికారుల్లో డిప్యూటీ కమిషనర్ జి . జనార్ధన్‌రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, డీసీఈఓ నాగేందర్‌రెడ్డి, ఎస్‌హెచ్ఓలు పాల్గన్నారు.గంజాయి, డ్రగ్స్‌ను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందిచారు.

## శ్రీ చైతన్య మామిళ్లగూడెం విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన




ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీ చైతన్య మామిళ్లగూడెం బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. తెలం గాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా శాదిఖానా ఫంక్షన్ హాల్లో World Funakoshi Shotokan Karate Organisation నిర్వహించిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో వారు అసాధారణ ప్రతిభతో పలు బహుమతులను గెలుచుకున్నారు.ఈ పోటీల్లో మొదటి తరగతి విద్యార్థి యశ్వంత్, ఆరో తరగతి విద్యార్థులు నంద గోపాల్ మరియు ఈశ్విన్ కుమార్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచారు. వీరి విజయానికి పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు శిక్షణకు ప్రతిఫలంగా వచ్చిన ఈ ఘనత పాఠశాల యాజమాన్యం ప్రశంసలు తెలియజేసింది.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న కారేపల్లి పోలీసులు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జనవరి6)మండల పరి ధిలోని లలితాపురం దగ్గర్లో సోమవారం ఉదయం టాస్క్ ఫోర్స్ మరియు లోకల్ పోలీసు సహాయంతో ప్రభుత్వ సరఫరా చేసే రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నటువంటి ఒక లారీ(TS 02T0009) ఒక ట్రాలీ(AP 02Y3691) ని పట్టుకొని సీజ్ చేసి అక్రమ వ్యాపారం చేస్తున్నటువంటి లారీ డ్రైవర్ సంతోష్ ,టాటా ట్రక్ డ్రైవర్ భూక్య నాగరాజు నిర్వాహకుడు భానోత్ కోటేష్, ఓనరు ఇతను వేపులగడ్డ సంబంధించిన వాడు ఇద్దరు డ్రైవర్లు కూడా ఇల్లందు సంబంధించిన వారు వీరు ప్రభుత్వం నమ్మకం నిషేధించినటువంటి ప్రభుత్వ సరఫరా బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పోలీసులు పట్టుబడగా కేసు నమోదు చేస్తున్నటువంటి కారేపల్లి పోలీస్.మొత్తం బియ్యం 28. 8 టన్నులు కిలోలు ఉన్నట్లు కారేపల్లి ఎస్ఐ మీడియాకు తెలిపారు.

## విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి.......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించాలి
-కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాటాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగి ందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సంద ర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుం దని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆన్ష , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి ....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరీషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్సా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన కౌన్సిలర్ వార రవి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సత్య నారాయణపురం గ్రామానికి చెందిన గణపురపు సర్వయ్యకు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చికిత్స పొందాడు. అనంతరం ట్రీట్మెంట్ కు అయిన ఖర్చు ఆస్పటల్ బిల్లులను ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవికి అందించి సాయం కోరగ దరఖాస్తు నింపి ఎమ్మెల్యే కు రవి తెలియపరచడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సూచనల మేరకు దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం చెక్కు వచ్చిన సందర్భంగా అనారోగ్య బాధితుడు ఘనపరపు సర్వయ్య కు రూ 18 వేల చెక్ ను కౌన్సిలర్ వార రవి చేతుల మీదుగా అనారోగ్య బాధితుడు సర్వయ్యకు అందించారు. దీంతో సహాయం కోరిన వెంటనే స్పందించిన కౌన్సిలర్ వార రవికి సర్వయ్య వార రవికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ఏపూరి బ్రహ్మం చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి బ్రహ్మం సంతాప సభకు ఇల్లందుకు విచ్చేసిన సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లు సోమవారం స్వర్గీయ ఏపూరి బ్రహ్మం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో పట్టణంలో సిపిఐ బలపడటానికి ఏపూరి బ్రహ్మం ఎంతగానో కృషి చేశాడని తెలిపారు. నలుగురితో కలివిడిగా తిరిగి పార్టీ సమస్య గాని ప్రజల మధ్య సమస్య గాని వచ్చినప్పుడు తనదైన శైలిలో పరిష్కరించి న్యాయం చేసేవాడని వారు పేర్కొన్నారు. ఆయన మరణం కుటుంబానికే కాక పార్టీకి, ప్రజలకుఎంతో తీరనిలోటన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఒక బలమైన నాయకుడు వారు తెలిపారు. సిపిఐ నాయకులుగా వామ పక్ష నాయకులలో ముఖ్య లుగా ఎదిగిన ఏపూరి బ్రహ్మం ప్రజలకు ఇంకా సేవ చేసే వయసు ఉన్నప్పటికీ అనారోగ్యంతో చనిపోవడం ఎంతో వేదనను కలిగిస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. సారయ్య,దేవరకొండ శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఏపూరి లతా దేవి, నాయకులు భోల్లి కొమరయ్య, గూగులోత్ కృష్ణ,సుందర్, వలి, కావేటి కొమరయ్య, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్,రాఘవేంద్ర,మంచాల వెంకటేశ్వర్లు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు

### – సీఐ బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తీసుకొనవలసి వస్తుందని ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను ఆధ్వర్యంలో హెచ్చరికలు జారీ చేస్తున్నామని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగకు ఎవరైనా వ్యక్తులు జూదమాడిన, జూదం నడిపించిన మరియు కోడిపందాలు, అసాంఘిక కార్యక్రమాలు చేయుట నేరము ఎవరైనా ఆ విధంగా పేకాట ఆడిపించిన , అదేవిధంగా కోడిపందెం ఆడిన, ఎవరైనా ఆడిపించిన, లేదా ప్రోత్సహించిన చట్టపరమైన చర్య తీసుకొని వారి పైన కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**– రైతు భరోసా కింది రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం, –ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ పైసలు తక్షణమే చెల్లించాలి**

**– అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ రైతులకు భరోసా అమలు కాలే...**

**–ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదు, – కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రైతు భరోసా కింది రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ.12వేలు మాత్రమే ఇస్తామని మోసం చేసిందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలు చేసి, మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఆరో గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ రైతు భరోసాను తక్షణమే చెల్లించాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని, ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్స న్ కాపు సీతాలక్ష్మి హెచ్చరించారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి

**–విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు**

**–సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.**

**–రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరింత పటిష్టమైన రక్షణ చర్యలు**

**–వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అడిషనల్ డీసీపీలు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించ డానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ డీసీపీ లు నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పోలీస్ అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**సైబర్ నేరాలపై అవగాహన**

సైబర్ నేరగాళ్ల బారిన పడ్డామని గుర్తించిన వెంటనే 1930/ లేదా https://cybercrime.gov.in/ లో నేరుగా ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బు వెనక్కి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. బాధితుల ఫిర్యాదు పై స్పందించి నేరగాళ్లు వినియోగించిన బ్యాంకు ఖాతాలను గుర్తించి వాటిలో లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుందని, బ్యాంకు ఖాతాల నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవీలను బ్యాంకులు అమోదించడానికి గంట వ్యవధి ఉంటుంది కాబట్టి నేరగాళ్లు డబ్బును మళ్ళించినా, వాటిని నగదుగా మార్చుకున్నా తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గమని విషయం పై అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాల్లో ఎక్కువగా ఓటీపీ సంబంధించినవి, తప్పుడు సమాచారం, మోసపూరిత వాగ్ధానాలతో జరిగే లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అప్రమత్తంగా వుండాలా అవగాహన కల్పించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు**



రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐరాడ్) ద్వారా కారణాలు తెలుసుకుని నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలపై విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టేందుకు జిల్లా రోడ్డు భద్రత కమిటీ పర్యవేక్షణలో అవసరమైన చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 68 బ్లాక్ స్పాట్స్‌ను ఆయా శాఖల వారిగా బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేయడం, వేగ నియంత్రికలు, సూచిక బోర్డుల ఏర్పాటు , జాతీయ, రాష్ట్ర, ఇతర ప్రధాన రహదారులతో పాటు వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి అనుసం ధానం చేసిన రోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రికలు నిర్మించాలని, ఫలితంగా వాహన చోదకుడు వేగాన్ని తగ్గించి, చుట్టుపక్కల వాహనాలను గమనించి ముందుకు వెళ్లే ఆవకాశం వుంటుందని అన్నారు. అదే సమయంలో ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), దారి మలుపులను తెలిపే సూచిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లలో సీటు బెల్టు, ఇతర మోటారు వాహన చట్టంలోని నిబంధనలు అమలు చేయడం. ఈ మూడింటిని అమలు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.

## తుళ్ళూరు సత్యం చేసిన సేవలు మరువలేనివి...బాగం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** సీపీఐ పార్టీ నేత స్వర్గీయ తుళ్ళూరు.సత్యం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అని సీపీఐ జాతీయసమితి సభ్యులు బాగం.హేమతురావు అన్నారు.మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన తుళ్ళూరు.సత్యం18వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రవ వానికి హాజరైన బాగం ముందుగా తుళ్ళూరు.సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనత్రం ఆయన మాట్లాడుతూ...సీపీఐ పార్టీ అభివృద్ధి కోసం సత్యం ఎంతో కృషిచేశారు పేదప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడనీ ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఐ గ్రామ కార్యదర్శి యాస.వేంకటేశ్వర్లు, జమ్ముల.ఉపేందర్ రెడ్డి,వేంకటేశ్వర్లు, యర్ర.బాబు,రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి.రమేష్,గోవిందరావు,కళావతి, పివిరావు,సీతారామయ్య,లలిత దేవి,ఎస్టియు ఉపాధ్యాయ నాయకులు గడల.భాస్కర్ రావు, లేడిబోయిన.గోపాల్ రావు,గడల.శ్రీను,నపర్తి.విష్ణుమూర్తి,పాపిట్ల.ఏసు,మోత్కూరి.వేంకయ్య,శంకర్ రావు,కట్ల.సత్యం పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ

**-పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే మైనార్టీ అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలు అయిన గ్రూప్ -1 ప్రిలిమ్స్ గ్రూప్-2, గ్రూప్ -3 గ్రూప్ -4 పరిక్షల కోసం కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పోటీ పరిక్షలు రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు పోటీ పరీక్షలు,బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ఈ ఉచిత శిక్షణ 4 నెలలు ఇవ్వబడం జరుగుతుందని అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు, (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) వి.వెంకటాయపాలెం లోని నూతన కలెక్టర్ ఆఫీసు భవన సముదాయములోని రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయములో జనవరి 10వ తేదీ లోపు సమర్పించాలని,ఇతర వివరాల కొరకు మొబైల్ నెం: 9704003002 ను సంప్రదించాలని తెలిపారు.

# ఆరు గ్యారంటీల అమలుకై ఉద్యమిద్దాం...

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం...**

**-మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ నేత లింగాల కమల్ రాజు.**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ ఆరు గ్యారంటీల పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నా రని ప్రభుత్వం పై విమర్శలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన రైతుబంధు దళిత బంధు రైతుబీమా రుణమాఫీ కెసిఆర్ కిట్టు కళ్యాణ్ లక్ష్మీ వంటి అనేక సంక్షేమ పథకాలను నిలిపివేశారని అన్నారు. ఎన్నికలలో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసగించారని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీయాలని ప్రజలను కోరారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రావాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు పార్టీ మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య మంకెన రమేష్ మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు వేముల నరసయ్య ఆళ్ల పానకాలరావు చాట్ల సురేష్, స్వామినేని అప్పారావు నన్నక కోటయ్య మైనార్టీ నాయకులు జావిద్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలును నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



వంగూరి ఆనందరావు మాదిగ ఎం ఎస్ పి జాతీయ కమిటీ నాయకులు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించబోయే లక్ష డప్పులు వేల గొంతుల ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ నినాదాలతోర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం రూరల్ మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మహాసభను నిర్వహించడం జరిగినది ఈ గ్రామ మహాసభలో ఎంఎస్పి జాతీయ కమిటీ నాయకులు ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో వర్గీకరణ అమలు కోరుకునే రాష్ట్రాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్గీకరణ జీవోను అమలు చేయటానికి ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఒకపక్క క్యాబినెట్ తీర్మానాలు చేస్తూ మరోపక్క ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్యాబినెట్ తీర్మానాల ప్రసక్తే లేకుండా సుప్రీంకోర్టు తీర్పుని శిరసా వహిస్తూ వర్గీకరణ జీ ఓని అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ జీవో అమలుపట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ ఒకపక్క ఉద్యోగ నియామకాలను పూర్తిచేస్తూ రాష్ట్రంలో మాదిగ మాదిగ ఉప్పకులాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తూ ముందుకు వెళ్లటం సరి అయినది కాదని దీనికి తగిన మూల్యం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చెల్లించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించినారు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో మాదిగ మాదిగ ఉప్పకొలాల ప్రజలు నిర్వహించబోయే లక్ష డప్పులు వేల గొంతుల కవులు కళాకారుల ఆక్రందన ర్యాలీని జయప్రదం చేయుట కొరకు రాష్ట్రంలోనే మాదిగ కవులు కళాకారులు మేధావులే కాక సబ్బండ వర్గాల ప్రజల తరఫున సబ్బండ వర్గాల కవులు కళాకారులు మేధావులు ఈ లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల ప్రదర్శనకు స్వచ్ఛందంగా సంఘీభావం తెలుపుతూ ఈ ప్రదర్శన ర్యాలీలో పాల్గొనటం జరుగుతుందని ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి వర్గీకరణ జీవో అమలుకు ముందుకు రావాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెప్పటం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ గ్రామ మహాసభలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సిరిపురపు బందయ్య మాదిగ విడియాల చింటూ మాదిగ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు జిల్లపల్లి లెనిన్ కుమార్ మాదిగ అధికార ప్రతినిధి బొడ్డు అనిల్ మాదిగ ప్రధాన కార్యదర్శులు వై రఘు మాదిగ పి రాములు మాదిగ ఉపాధ్యక్షులు కొమ్ము వినయ్ కుమార్ మాదిగ జిల్లపల్లి గణేష్ మాదిగ గౌరవ సలహాదారులు జిల్లపల్లి రాములు జిల్లపల్లి ఎర్ర వెంకటేశ్వర్లు కొమ్ము నరసయ్య మాదిగ కుక్కల అశోక్ మాదిగ బూరుగడ్డ మోహన్ రావు మాదిగ కొమ్ము లక్ష్మయ్య మాదిగ బొడ్డు చంద్రమోహన్ మాదిగ చింతేటి నాగేంద్ర మాదిగ బొడ్డు రాంబాబు మాదిగ బొడ్డు కృష్ణ మాదిగ జిల్లపల్లి వెంకటేశ్వర్లు మాదిగ కొమ్ము వీరబాబు మాదిగ మాదాసు వీరయ్య మాదిగ జిల్లపల్లి వెంకటేశ్వర్లు మాదిగ కొమ్ము వీరయ్య మాదిగ మరియు గ్రామ ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో ఈ గ్రామ సభలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యకు సత్వర పరిష్కారం చూపిన 'మండల ప్రజావాణి'

**-పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మండల అధికారులు**

**-మండల ప్రజావాణిలో ఫిర్యాదుకు స్పందించిన మండల అధికారులు**

**-అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**





ఇటీవల పారిశుద్ధ్య సమస్యపై మండల ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు గత రెండు రోజుల క్రితం స్పందించిన మండల రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సోమవారం మండల కేంద్రమైన బోనకల్ లోని 11వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ వీవీఎస్ శాస్త్రి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ లు పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పారిశుధ్య సమస్య పడకేసి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల ప్రజావాణి కార్యక్రమం ద్వారా సత్వర పరిష్కారానికి కృషిచేసిన సంబంధిత మండల అధికారులను 11వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళల్లో వాడుకునే నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉంటే పరిసర ప్రాంతంలోని గుంతలలోకి చేరితే మురుగునీటి సమస్య ఏర్పడుతుందని తద్వారా దోమలు వృద్ధి చెంది ప్రజలకు ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సాధ్యమైనంతవరకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటే దోమల వృద్ధి చెందవని తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హోటల్ యజమాని పర్సనబోయిన హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

**-వైరా పట్టణ కమిటీ సమావేశంలో భూక్యా వీరభద్రం**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించి తెలంగాణ రాష్ట్రం నాలుగవ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ప్రజల సమస్యలతోపాటు రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే భవిష్యత్తు పోరాటాలు కోసం ప్రజలు గడపగడపకు సిపిఎం కార్యక్రమాన్ని ఆదరించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, నరసింహారావు. కృష్ణవేణి, నాగుల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి ఆద్వర్యంలో నిరసన ర్యాలీ, దిష్టి బొమ్మ దగ్ధం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి ప్రియాంక గాంధీ వాద్రా పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ మహిళల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి దిష్టి బొమ్మ దహనం చేశారు..ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ లు మాట్లాడుతూ..
బీజేపీ నాయకులకు మహిళలంటే చిన్న చూపు చూస్తుందని, ఇప్పటికైనా అనుచిత వాఖ్యలు చేసిన అభ్యర్థి టికెట్‌ను రద్దు చేయాలని రానున్న రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బీజేపి ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓ .బి.సి.కిసాన్ కాంగ్రెస్, ఎస్సి సెల్, సేవాదళ్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, కన్నం వైష్ణవిప్రసన్న, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, భవాని, ప్రత్తిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, లక్ష్మి, నాగమణి, నీలవేణి, సుగుణ, ఉమాదేవి, జ్యోష్ణ, సమీరా, రహేమా, వాసిం, గడ్డం వెంకటయ్య, మహమూద్, సంపటం నరసింహారావు, నూకారపు వేంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజి భాయ్, యశ్వంత్, సాయి, సురేష్ నాయక్, జాని, పాషా, మందపల్లి నాగమణి, తూములూరి లక్ష్మి నరసింహారావు, ఏలూరి రవి కుమార్, కిలారి అనిల్ , దొడ్డా ప్రవీణ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలకూర నాగరాజు, బోడేపూడి రాజా,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్‌గా ఎన్నికైన ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్

**-టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్‌గా ఎంపికైన షేక్ ఇమామ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ..**

**-షేక్ ఇమామ్ కు శాలువా కప్పి సన్మానించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి..**







ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలోపార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా 8 మందిని ఎంపిక చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నో సంవత్సరాలుగా నమ్మకంగా ప్రధాన అనుచరుడిగా ఉన్న ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్ ను టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నియమించారు. ఈ సందర్భంగా షేక్ ఇమామ్ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువ కప్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు..అనంతరం టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా ఎంపికైన షేక్ ఇమామ్ కు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శాలువా కప్పి సన్మానించారు..అదేవిధంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీద షేక్ ఇమామ్ నియామక పత్రంని అందుకున్నారు..ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నేత షేక్..ఇమామ్ భాయ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నాకు బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ..

**-జాయింట్ కలెక్టర్ ని కలిసిన తుడుందెబ్బ నాయకులు.., -ఆదివాసి హక్కులను కాపాడుకుంటాం.. పోదెం రామ్మూర్తి**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లిజనవరి6)మండలంలోని జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ భూభాగంలో పిసా జివో ప్రకారం1996 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి తుడుం దెబ్బ పోదెం రామ్మూర్తి కోరుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం పొదెం రామ్మూర్తి మాట్లాడుతూ..ఆదివాసి చట్టాలను గౌరవించి మాకు దక్కాల్సిన హక్కులను కాళరాస్తున్న కొందరు నాయకులు పబ్బం ఓట్ల కోసమే మమ్మలను మోసం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇల్లు (గృహలక్ష్మి) కమిటీలను, ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో రద్దు చేయాలని,పెసా గ్రామ సభల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక జరగాలని కోరుతూ, డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వపిాంచుచున్నాము ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుటకు కొరకు జిల్లా కమిటీ కలెక్టర్ డిమాండ్లతో కూడినమెమోరాండం ఇచ్చుచున్నాము,కచ్చితంగా ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ లుముక్తి రాజు,కోడెం వెంకటే శ్వర్లు,జిల్లా సభ్యులు పులసం భద్రం,మోకాళ్ళ సతీష్ కుమార్ ముక్తి కోటేష్ తాటి పాపారావు,ఈసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సేవాగ్రంధ ప్రారంభోత్సవం.. జయరాజు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి జనవరి5) మండల కేంద్రంలోని పిఆర్టియు మండల విద్యా శాఖ కార్యాలయంలో సోమవారం విద్యా శాఖ అధికారి డి జయరాజు సమక్షంలో మన మండలంలో నూతనంగా మండలానికి వచ్చిన 28 మంది ఉపాధ్యాయులకు సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో సేవా గ్రంధాలు ప్రారంభించడం జరిగింది. వచ్చిన ఉపాధ్యాయులందరూ క్రమశిక్షణతో మంచి హృదయాలతో విద్యాశాఖ అధికారి అనుమతులతో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు కలిసి మెలిసి విద్యార్థులతో ఉండాలని వారు కోరారు. జరుగుతున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి విద్యను అందించి సేవా గ్రంథాలను ముందుకు తీసుకువెళ్లాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బాలిని వెంకటరెడ్డి,వాంకుడోత్ మంగీ లాల్, మండల కార్యవర్గ సభ్యులు ఎల్ లక్ష్మణ్, ఎ.సతీష్,ఎ.శంకర్,టి.రమేష్,బి రాజ్ కుమార్,శ్రీ లత,బి అనూష తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి

**-మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె హనీఫ్...**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జనవరి6)మండలంలోని మైనార్టీలు ఈనెల 10లోపు మైనారిటీలు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మాజీ మండల కో ఆప్షన్ హనీఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ -1 ప్రిలిమ్స్,గ్రూప్-2, గ్రూప్3 ,గ్రూప్ -4 పరీక్షలు,కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్,రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు,సిక్కులు,బౌద్ధులు,జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్,ఆదాయ,కుల ధృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి-10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని మాజీ మండల కోఆప్షన్ సభ్యులు హనీఫ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైరాలోరెండు జిల్లాల స్థాయి పాటల పోటీలు

వైరాసూర్యమేజర్ న్యూస్:ః
వైరా మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా రవళి కళానిలయం చారిటబుల్ ట్రస్ట్ వైరా,వారి ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి సినిమా పాటలు పోటీలు దేశభక్తి అభ్యుదయ పోటీలు నిర్వహించనున్నట్లు రవళి కళా నిలయం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గద్వాల రమేష్ తెలిపారు 13వ తారీకు సాయంత్రం మూడు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పాటల పోటీలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

పోటీలో పాల్గొన్న దలచినవారు ఎంట్రీ ఫీజు 200 రూపాయలుగా నిర్ణయించబడినది పాటల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ 10116లు రెండవ బహుమతి రూ 5116 రూపాయలు మూడో బహుమతి రూ 3116 లు నాలుగో బహుమతి రూ2116 లు మరియు కన్సిలేషన్ బహుమతులు కలవు పాటలు నిర్వహించు స్థలం వైరాలోని కొత్త బస్టాండ్ సెంటర్లో ఉన్న ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో పాటలు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు ఎంట్రీలు పంపవలసిన చిరునామా గద్వాల రమేష్ చరణ్ తేజ మెడికల్ షాప్ కొత్త బస్టాండ్ రింగ్ రోడ్డు వైరా సెల్ నెంబర్ 9948643074 కావున కళాకారు లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మనవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హర్షిత్‌కు బంగారు పథకం

## – అభినందించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ మునుగోటి రవి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పథకం సాధించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థి జీ హర్షిత్ ను ప్రిన్సిపాల్ మునుగోటి రవి అభినందించారు. ఖమ్మం షాదీఖానా ఫంక్షన్ హాల్ లో ఈ నెల 5న ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి పది జిల్లాల నుండి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆర్జెసి బ్రాంచ్ లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి జీ హర్షిత్ అండర్ 14 కటావిభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మునుగోటి రవి మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీహర్ష రాజు మాట్లాడుతూ... నేటి బాలబాలికలందరు ఆత్మ రక్షణకే కాదు మంచి ఆరోగ్యానికి కూడా కరాటే నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హర్షిత్ తల్లిదండ్రులు మాధురి, సైదులు, కరాటే మాస్టర్ ఆరిఫ్ ని పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన మధుర, కో–ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ కో–ఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ కో–ఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇన్చార్జి మనీ, స్వాతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని బాలుడిని అభినందించారు.

# సామాజిక సేవ ఓ వరం - కలెక్టర్

## –పిఎస్ఆర్ ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
సామాజిక సేవ ఓ వరం లాంటిదని సామాజిక చైతన్యానికి, అభివృద్ధికి కృషి చేయడం ముఖ్యంగా విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు పేద, –మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ట్రస్టు సేవలు మరింత విస్తృత పర్చాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, కనపర్తి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్రావు, మీడియా ప్రతినిధులు ఏనుగు వెంకటేశ్వరరావు, నలజాల వెంకట్రావు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎం.ప్రసాద్







**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నికలు సిద్దిపేటలో 4.5 తేదీలలో. జరిగినాయి . ఈ మా మహాసభలలో ఖమ్మం కు చెందిన ఎం. ప్రసాద్ ను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎన్నుకోవడం జరిగింది . ప్రసాద్ విద్యుత్ శాఖ లో వివిధ పదవులు చేసి ఇప్పుడు రాష్ట్రస్థాయి పదవికి ఎంపికయ్యారు . గతంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా , జిల్లా ఉపాధ్యక్షుడిగా , కంపెనీ కార్యదర్శిగా మూడు దఫాలుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు . గత 25 సంవత్సరాల నుండి కార్మిక , ఉద్యోగుల సమస్యల కోసం హక్కుల కోసం అహర్నిశము పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్మిస్తూ ఖమ్మం జిల్లాలో యూనియన్ బలోపేతానికి తన వంతుగా కృషి చేసి , కంపెనీ స్థాయి 16 జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ఎంపికై మూడు దఫాలుగా పనిచేసి , ప్రస్తుతము రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక అయినారు . ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వాటిలో విజయం సాధించాన వాటిలో ప్రధానమైనవి సబ్‌స్టేషన్ల లో పనిచేసే కార్మికులను జేఎల్ఎంలుగా నియమించే దానిలో , టీ టఫ్ ఏర్పడి సబ్ స్టేషన్ కార్మికులను సంస్థలో విలీనం చేసిన పోరాటంలోనూ , వేతన ఒప్పంద సమయంలో అధిక వేతనాలు సాధించటం , అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు సాధించే పోరాటంలోనూ , పీస్ రేట్ కార్మికులకు జీతాలు పెంపుదల లోను , సంస్థలు కార్మికులకు కనీస వేతనాలు , ఈపీఎఫ్ సాధించే పోరాటాలలోను , విస్తృతంగా కార్మికులను ఐక్యము చేసి చైతన్యపరిచే అనేక ఉద్యమాలు నిర్మించి , మెరుగైన వేతనాలు ఇప్పించడానికి విశేష కృషి చేసినారు . జిల్లా స్థాయిలోనూ , కంపెనీ స్తాయి వరంగల్ లోనూ , హైదరాబాదులోనూ జరిగే పోరాటాలకి విశేష కృషి జరిపినారు . తన సేవలకు గుర్తింపుగా ప్రస్తుతం రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్ష పదవి కి ఎంపిక అయినారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు హక్కులు కల్పించడంలో విఫలమైన సందర్భాలలో ఆర్టీసీ , ఎల్ఐసి , బిఎస్ఎన్ఎల్ , ఉద్యోగుల పోరాటాలలోను తమ సహకారాన్ని అందజేసినారు . అంతేగాక విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో, కార్మిక సంక్షేమ కార్యక్రమాలలోనూ, వివిధ స్థాయిలలో అధికారులతో చర్చలు జరపటం లోను సమస్యలు పరిష్కరించడంలోనూ ఇతర యూనియన్ లతో కలిసి ఐక్య పోరాటాలలో ను కీలక పాత్ర పోషిస్తూ , ఎంపీడీసీఎల్ లో ప్రమోషన్లు సాధించటం లోను , ట్రాన్స్ఫర్స్ ఒక క్రమబద్ధంగా జరపడానికి యాజమాన్యాన్ని ఒప్పించి విజయం సాధించారు . కార్మిక సంక్షేమ పథకాలైన కోటి రూపాయల బీమా , ట్రస్ట్ ఏర్పాటు విషయంలోనూ, ఇన్సూరెన్స్ సంబంధించి అనేక విషయాలలో యాజమాన్యంతో చర్చలు జరిపింది వాటికి అమలకు విశేష కృషి చేసినారు . బాధ్యత పెరిగినది ఎం ప్రసాద్ ప్రస్తుత రాష్ట్రస్థాయి ఉపాధ్యక్ష పదవిలో ఉండటం వల్ల ఇటు ఖమ్మం , వరంగల్ తెలంగాణ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్మించి ఆర్టిజన్ కన్వర్షన్ లోను , పీసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించడానికి , విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ డిమాండ్ తో పాటు రాబోయే రోజులలో కార్మికులను ఉద్యోగులను చైతన్య పరుస్తూ యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఒప్పించడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు చేయవలసిన బాధ్యత ఉందని , ఈ సమస్యలు పరిష్కారం వరకు తను అవిశ్రాంతంగా పనిచేయవలసి ఉందని తెలియజేశారు . ఈ కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి , ఎల్లవేళలా అండదండలుగా ఉంటున్న కార్మిక , ఉద్యోగ , ఉన్నతాధికారులకు నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి , పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .

# ప్రజావాణిలో ఖమ్మంజిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాకసి తండా గ్రామస్తులు...



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ప్రజావాణి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మమీల్ ఖాన్ ని రాకసితండ గ్రామస్తులు కలిశారు..ఇటీవల వరద ఉధృతికి కొట్టుకుపోయిన ఇళ్లను ప్రభుత్వం తరఫున ఇల్లు కట్టించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు,అదేవిధంగా దేనికి పనికి రాకుండా అయినా పంట పొలాలను సరిచేసి తిరిగి వ్యవసాయానికి అనుకూలంగా ఉండేలా చెపించి మా తండా కు న్యాయం చేయాలి అని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్ కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ గారు బాధితులందరికీ ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తిరుమలాయమండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర మోహన్ మరియు దేశ్య శంకర్ దాసు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి ఆద్వర్యంలో నిరసన ర్యాలీ, దిష్టి బొమ్మ దగ్ధం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి ప్రియాంక గాంధీ వాద్రా పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ మహిళల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి దిష్టి బొమ్మ దహనం చేశారు..ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ లు మాట్లాడుతూ..బీజేపీ నాయకులకు మహిళలంటే చిన్న చూపు చూస్తుందని, ఇప్పటికైనా అనుచిత వాఖ్యలు చేసిన అభ్యర్థి టికెట్‌ను రద్దు చేయాలని రానున్న రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బీజేపి ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో విరితో పాటు జిల్లా ఓ .బి.సి.కిసాన్ కాంగ్రెస్, ఎస్సి సెల్, సేవాదళ్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, కన్నం వైష్ణవిప్రసన్న, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, భవాని, ప్రత్తిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, లక్ష్మి, నాగమణి, నీలవేణి, సుగుణ, ఉమాదేవి, జ్యోష్ణ, సమీరా, రహేమా, వాసిం, గడ్డం వెంకటయ్య, మహమూద్, సంపటం నరసింహరావు, నూకారపు వేంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజి భాయ్, యశ్వంత్, సాయి, సురేష్ నాయక్, జాని, పాషా, మందపల్లి నాగమణి, తూములూరి లక్ష్మి నరసింహరావు, ఏలూరి రవి కుమార్, కిలారి అనిల్ , దొడ్డా ప్రవీణ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలకూర నాగరాజు, బోడేపూడి రాజా,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో చట్టాలను పరిగణలోకి తీసుకోవాలి

### టియూడిఎఫ్ జిల్లా కన్వీనర్ కొండపల్లి శ్రీధర్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** చట్టపరమైన, రాజ్యాంగపరమైన, ఏజెన్సీ వివాదాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు పూనుకోవడం సుమారు రెండు లక్షల మందికి పైగా ఉన్న ప్రజానీకం యొక్క కనీస సౌకర్యాలను, ప్రజాస్వామ్య పరిపాలనను దృష్టిలో పెట్టుకోకుండా, పారిశ్రామిక వేత్తలకు , రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే చర్య అని, ప్రభుత్వం ప్రజల భయాందోళనలను, గందరగోళాలను తొలగించాలని తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫోరం (పట్నం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో మున్సిపాలిటీగా, కార్పొరేషన్ గా ఎన్నికలు నిర్వహించాలంటే ఆర్టికల్ 243 జెడ్ సి (3) వర్తించకుండా ఎన్నికలు నిర్వహించటం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు ఉత్తర్వులలో స్పష్టంగా చెప్పారని,ఈ కారణంతోనే పాల్వంచకు గత 26 సంవత్సరాలుగా ఎన్నికలు జరగటం లేదని, దీంతో ప్రజానీకం కనీస సౌకర్యాలు కూడా లేక, ప్రజాస్వామ్య ప్రజా పరిపాలన లేకుండా అవినీతి, నిధుల దుర్వినియోగం, అధికారుల పాలనలో ప్రజలు మగ్గుతున్నారని, ఇట్టి అనుభవం మన ముందు స్పష్టంగా కనపడుతుందని, ఇట్టి విషయాలు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిదులకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. అత్యధిక మంది ప్రజానీకం ఎస్సీ, ఎస్టీ,బీసీకి చెందిన వారని, వీరిలో అత్యధికులు దారిద్ర్య రేఖకు(బిపిఎల్ )కి దిగువగా ఉన్నవారేనన్నారు. వీరు కార్పొరేషన్ లో పన్నుల భారాన్ని కూడా భరించలేరని, భౌగోళికంగా కూడా లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి ఏజెన్సీలుగా ఉన్నవని, వీటికి అటు రెండు కిలోమీటర్లు ఇటు2 కిలోమీటర్లు దాటి పోవాల్సి ఉంటుందని, ఏకీకృతంగా లేదని, కొత్తగూడెం మినహా పాల్వంచ, సుజాతనగర్ కొద్దిపాటి భాగం మాత్రమే పట్టణ నేపథ్యం ఉంటుందని ఎక్కువ భాగం గ్రామీణ నేపథ్యంగా ఉందన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అధికారం మా చేతిలో ఉంది,మేము ఏదైనా చేస్తామని, రాజ్యాంగం, చట్టాలు మాకు అవసరం లేదనీ,ప్రజలతో మాకు సంబంధం లేని విధంగా వ్యవహరిస్తే, గతంలోని తప్పులనే తిరిగి కొనసాగిస్తే ప్రజలు సహించే పరిస్థితిలో ఉండరనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు పునారాలోచన చేయాలని, కార్పొరేషన్ అంటూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కొద్దిమంది కోర్టుకు పోయ్యే పరిస్థితులు కూడా ఉంటాయని గుర్తు చేశారు. అటువంటి పద్ధతులు నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన, ప్రజాల కనీస సదుపాయాలను కోరుకునే వారు, మన భవిష్య తరాలను మంచిగా ఉండాలని కోరుకునే వాళ్ళందరూ ఐక్య నిర్ణయాలతోటి, ఐక్య ఉద్యమాలకు కలిసి రావలసిందిగా ఆయన తెలిపారు.

# కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా సంకేపల్లి ప్రమాణ స్వీకారం

### సంకేపల్లి, జనక్ ప్రసాద్ లను సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకత్వం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** హైదరాబాద్ అంజయ్య భవన్ లో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్, ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులు గా సంకేపల్లి నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఐఎన్ టియుసి నాయకత్వం సంకేపల్లి నరసింహారెడ్డి జనక్ ప్రసాద్ లను ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జనకుప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కనీస వేతనాలుసలహా మండలి చైర్మన్ కిస్తూ కార్మిక, కర్షకుల పై ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. అందరి సహాయ సహకారాలతో రాబోవు అతి తక్కువ కాలంలో, మినిమం వేజెస్ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన వారికి, ఇక్కడ వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబర్రావు,అన్ని ఏరియాలో ఐఎన్టీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి టేకులపల్లిలో నిరసన




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** ఎన్నికల ముందు ప్రతీ రైతుకు, రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ. 15,వేలు ఇస్తానని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ. 12,వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన ,కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు టేకులపల్లి లో సోమవారం నిరసన చేపట్టి మండల తాసిల్దార్ నాగ భవానికి వినతిపత్రం అందజేసారు. అనంతరం పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ మాట తప్పుతూ, ప్రతీ హామీని విస్మరిస్తూ కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్ళీ మళ్ళీ నిరూపించిదని ఎద్దేవా చేశారు.రాష్ట్రం అప్పులపాలు అయిందని ,అబద్ధాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎండ కడతామన్నారు. తెలంగాణాలో ఏం జరుగుతుందో వివరంగా ప్రజలకు తెలియజేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా రేపు జిల్లా వ్యాప్తంగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసనలు చేపడుతారనితెలిపారు.ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, బానోతు కిషన్ నాయక్, భూక్యా బాలకృష్ణ, చీమల సత్యనారాయణ, కుమ్మరి కిరణ్, భూక్యా లాలూ నాయక్, జె. లచ్చు, ఎ. లక్పతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడండి

### ప్రజావాణిలో19 వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రభుత్వం నిర్వహించే సర్వేలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు అదనపు కలెక్టర్ విద్యా చందనను కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. వార్డుల్లో జరుగుతున్న ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్ల సర్వే లోటుపాట్లపై ఆమెకు వివరించారు.వార్డుల్లో అనేకమంది పేదలు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వారి పేర్లు ఆన్ లైన్ లో రాకపోవడం వల్ల వారు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా సర్వే నిర్వహించి, వారికి కూడా ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపిన బిఆర్ఎస్ నేతలు

### ఆరు గ్యారెంటీల కరపత్రాల దగ్ధం

### రైతులకు రూ.15వేలు ఇవ్వాల్సిందే





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు బందు పథకం కింద రూ 15 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నేతలు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో చాతకొండ రోడ్డు సెంటర్ లో సోమవారం నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో ఆరు గ్యారంటీల కరపత్రాలను దగ్ధం చేసి దున్నపోతు పై ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఊరేగించి బొందల గడ్డ బొంద పెట్టారు. ఈ సందర్భంగా కొట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద ఎకరాకు పెట్టుబడి సాయం రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలు చేసి, మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఆరో గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ప్రశాంతినగర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లోతు వాగు మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, బిఆర్ఎస్ టీ టైపు మునీర్, రైతులు గూగులొత్ బద్రు బొడ రాము, బాలు నాయక్, అజ్మీర విజయ్ కుమార్, రాజవరపు మురళి లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** అక్రమాలకు నిలయంగా మారిన పాల్వంచ తోగ్గుడెం క్వారీ నిర్వహణ దారులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల అండదండలతో క్వారీ నిర్వహకుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతోందని ఆరోపించారు. రాజకీయ నాయకుల ఒత్తిడి, క్వారీ నిర్వాహకులు ఇచ్చే మామూళ్ల మత్తుకు అలవాటు పడిన మైనింగ్,రెవెన్యూ అధికారులు నిద్ర నటిస్తూ పరోక్షంగా సహకరిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనుమతులు పొందిన ప్రదేశంలో కాకుండా ప్రభుత్వ భూముల్లో,అటవీ భూముల్లో మైనింగ్ చేస్తూ,అనుమతికి మించి లోడింగ్ చేస్తూ వాహనాలను తరలిస్తున్నా ప్రజల,పశువుల ప్రాణాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమ మైనింగ్,రవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.